జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

నిజామాబాద్ | సోమవారం 22 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 138 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, ఉత్సవము: ఆరుద్ర కార్తె, సూర్య చంద్రుల సమయాలు, సూర్యోదయం : 5:27 సూర్యాస్తమయం : 6:31, చంద్రోదయం : 12:17 చంద్రాస్తమయం : 12:30, పంచాంగం : తిథి : శుద్ధ అష్టమి రా. 7:31 వరకు, తర్వాత నవమి, నక్షత్రం : ఉత్తర మ. 2:44 వరకు, తర్వాత హస్త, యోగం : వ్యతీపాత మ. 3:09 వరకు, తర్వాత వరీయాన్, కరణం: భద్ర ఉ. 7:45 వరకు, తర్వాత బవ రా. 7:31 వరకు, తర్వాత బాలవ


Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# యూరియా యాప్ పై రైతుల ఆందోళన



మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామంలో ఆదివారం గ్రామ ప్రజలు యూరియా ఆప్ ను తొలగించి పాత విధానం పద్ధతిలో యూరియాను పంపిణీ చేయవలసిందిగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియా యాప్ ను తీసేసి గతంలో మాదిరిగా యూరియా సప్లై యధావిధిగా ప్రతి రైతుకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేశారు. ఈ యొక్క యాప్ ద్వారా నిరక్షరాసులైన రైతులు అదేవిధంగా స్మార్ట్ ఫోన్ లేని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ యాప్ ద్వారా నిమిషాల వ్యవధిలోని బ్యాగులు స్లాట్ బుక్ అవుతున్నాయని ఏమీ తెలియని రైతులకు ఈ యొక్క యాప్ అవగాహన లేనందున ప్రభుత్వం తక్షణమే స్పందించి యధావిధిగా యూరియా పంపిణీ చేసే విధంగా కార్యచరణ రూపొందించాలని రైతురు డిమాండ్ చేశారు. తక్షణమే స్పందించిన వ్యవసాయ శాఖ అధికారిని ఏడీఏ రైతుల ధర్నా వద్దకు చేరుకొని రైతులకు నచ్చజెప్పి ప్రభుత్వానికి మీ యొక్క సలహాలు సూచనలు పంపడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులు సహకరించాలని వ్యవసాయ సిబ్బందికి సహకరిస్తే యూరియా సప్లై మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి క్లస్టర్ ఏఈఓ రాకేష్ మినుకుల, బిపార్టీ నాయకులు గరీజాల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గంగారాం, ప్రసన్న కుమార్, సీనియర్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఎమ్మెల్యే మదన్ మోహన్



ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ, అవసరమైన ప్రతి సందర్భంలో అండగా ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామా నికి చెందిన బొంది శివరాజ్ కుమార్తె వివాహ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ సహకారంతో పుస్తె మట్టెలు అందజేయడం జరిగింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్న కుటుంబానికి ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వివాహం వంటి శుభకార్యానికి అవసరమైన సమయంలో ఎమ్మెల్యే అందించిన సహకారం జీవితాంతం మరువలేనిదని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లా డుతూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడిలా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, అవసరమైన సమయంలో అండగా నిలుస్తు న్నారని పేర్కొన్నారు. ప్రజల బాధలను తన బాధగా భావించి, వారి ఆనందాల్లో భాగస్వామి అవుతూ, ఆపదలో ఆదుకుంటూ సేవాభావంతో పనిచేస్తున్న నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభి వృద్ధి కార్యక్రమాలతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు ప్రోత్సాహం, వైద్య సహాయం, సామాజిక సేవా కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు వంటి అనేక కార్యక్రమాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతరం చేపడుతున్నారని నాయకులు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కార మార్గం చూపిస్తున్న ప్రజానాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# పనసపండ్ల మాటున రూ. 1.93 కోట్ల అక్రమ గంజాయి రవాణా భగ్నం

పక్కా ప్లాన్‌తో అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు చేసిన కామారెడ్డి పోలీసులు!

కామారెడ్డి పోలీసుల అప్రమత్తత..387.128 కిలోల భారీ గంజాయి సీజ్...

ముగ్గురు నిందితులు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు.. అశోక్ లేలాండ్ వాహనం, మొబైల్స్, నగదు స్వాధీనం!

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,





# యూరియా కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం: దుద్దాల అంజిరెడ్డి



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్, జూన్ 21 (ప్రజా జ్యోతి)**రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలాల వారీగా నిర్వహిస్తున్న ప్రెస్‌మీట్లలో భాగంగా బీర్కూర్ మండల కేంద్రంలో ఆదివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీర్కూర్ గ్రామ సర్పంచ్ ధర్మతేజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియా ఎరువులను సకాలంలో అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం రైతులు యూరియా కోసం పడిగాపులు కాచే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా, కాంప్లెక్స్ ఎరువులను సమృద్ధిగా సరఫరా చేశామని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ పాలనలో ఎరువుల పంపిణీలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు క్యాబినెట్ హోదాలో ఉన్నప్పటికీ నియోజకవర్గ రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా పంపిణీ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో మాదిరిగానే రైతులకు సులభంగా ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియా కొరతను నివారించాలని, లేకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అడహాక్ కమిటీ అనిల్ బోడ రామచందర్ వసంతరావు రాములు సంతోష్ ఖాజా ఖాన్ ఎల్లప్ప రైతు ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

## - సమాజంలో యోగా సంస్కృతి పెరిగితే నేరాల శాతం కూడా తగ్గుతుంది

## - యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది





**కామారెడ్డి ప్రతినిధి జూన్ 21. (ప్రజాజ్యోతి)** జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొని యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని, ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న ఆయన, ముఖ్యంగా పోలీసు సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగా ఎంతో అవసరమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకుంటే క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం, మానసిక సమతుల్యత పెరిగి నేరాల శాతం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 30 నిమిషాలు యోగా సాధనకు కేటాయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, ఆర్ఐ నవీన్, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా ఆరోగ్యకరమైన జీవన విధానానికి పునాది





## - అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 21. (ప్రజాజ్యోతి)** యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వి. గిరి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం కామారెడ్డి ఖేలో ఇండియా కేంద్రంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వమని, ఇది శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సమతుల్యతను నెలకొల్పుతుందని తెలిపారు. నేటి వేగవంతమైన జీవన విధానంలో ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత, క్రీడాకారులు, ఆయుష్ శాఖ సిబ్బందితో కలిసి యోగాసనాలు నిర్వహించారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, యువత, క్రీడాకారులు, ఆయుష్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. డా. వెంకటేశ్వర్లు (ఆయుష్ నోడల్ అధికారి, అదనపు డీఎంహెచ్ఓ ), జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాజా గౌడ్, జిల్లా యువజన సేవల సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. జిల్లా ప్రజలు యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి కోరారు.

# ప్రశాంతంగా నీట్ పరీక్ష తెలంగాణ యూనివర్సిటీ సెంటర్ ను పర్యవేక్షించిన నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ యం. రాజేష్ చంద్ర

**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 21** తెలంగాణ యూనివర్సిటీ , బోధన్ , నిజామాబాద్ లోని పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులు , వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అలాగే పరీక్షల నిబంధనలు కచ్చితంగా అమలు కావాలనే దృష్ట్యా , సెక్యూరిటీ చెక్‌లను కఠినంగా నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని తెలిపారు. నగర ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి పరీక్షల నిర్వహణ విజయవంతం కావడానికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, ఐపిఎస్, పరీక్ష కేంద్రాల ప్రిన్సిపాల్స్ మరియు అబ్జర్వర్లు నిజామాబాదు బోధన్ ఆర్మూర్ ఏ.సి.పిలు మరియు సి.ఐ లు ఎస్.ఐలు తదితరులు కలరు.

# ప్రపంచానికే గొప్ప అత్యంత సంపద యోగ

## యోగా గురువులకు సన్మాన కార్యక్రమం



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 21** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సర్వదేవత పరంజ్యోతి భగవతి ఆలయంలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యోగా గురువులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ యోగాతో శారీరక ఆరోగ్యమే కాక మానసిక ఆరోగ్యం సమకూరుతుందని పాఠశాల స్థాయిలోనే యోగాను ఒక సబ్జెక్టుగా తీసుకొని విద్యార్థులకు నేర్పించాల్సిన అవసరం ఉన్నదని, ఎన్నో సంవత్సరాల నుండి నిస్వార్థంగా యోగ పై అవగాహన కల్పిస్తూ వేలాది మందికి యోగ ప్రాధాన్యతను తెలియజేసిన గురువులు గరిపల్లి అంజయ్య, తిమ్మారెడ్డిగారి అంతి రెడ్డి,బండి రాములు,అర్వపల్లి రమేష్, ఎల్లంకి సుదర్శన్ లను సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న, ఉపాధ్యక్షులు రాజూరి మనోహర్, కొత్త భీమ్ రాజ్,ఆధ్యాత్మిక విభాగం కోశాధికారి నంగునూరి కాశీనాథం లు పాల్గొనడం జరిగింది.

# బీబీపేట లో ఘనంగా యోగా దినోత్సవం




**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 21** బీబీపేట మండల కేంద్రంలో గల జడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో ఆదివారం రోజున ప్రపంచం యోగా దినోత్సవంను పురస్కరించుకుని యోగా గురువులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ మన భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యుత్తమ మరియు అమూల్యమైన కానుక యోగా. ఇది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు. మనస్సు, శరీరం మరియు ఆత్మల మధ్య సమతుల్యతను సాధించే ఒక అద్భుతమైన మార్గం. నేటి ఆధునిక, వేగవంతమైన జీవితంలో మనం చాలా ఒత్తిడిని ఎదుర్కొంటున్నాము. ఈ ఒత్తిడిని జయించడానికి, మనల్ని మనం ఆరోగ్యంగా ఉంచుకోవడానికి యోగా ఎంతో దోహదపడుతుంది. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయి. అలాగే రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. యోగాను మన నిత్య జీవితంలో భాగంగా చేసుకుందాం. శారీరక దృఢత్వాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందించుకుందాం. యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి. అని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పంపరి శివరాజు, ఉప్పల అనంత్ కుమార్, భాశెట్టి నాగేశ్వర్, మురికి శ్రీనివాస్, చందుపట్ల శ్రీహరి, ఏంబరి స్వామి, దోమల సిద్ధరాములు, వడ్ల భూమయ్య, పెంటప్ప, కుర్ల రాజయ్య, దడిగే నర్సింలు, మామిడాల రమేష్, వడ్నాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ముమ్మరంగా ఓవర్ లోడ్ వాహనాల తనిఖీలు:

## మూడు వాహనాలు సీజ్






**కామారెడ్డి ప్రతినిధి జూన్ 21. (ప్రజాజ్యోతి)** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ దుర్గ ప్రమీల మార్గదర్శకాల ప్రకారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఓవర్‌లోడ్‌తో తిరుగుతున్న వాహనాలపై రవాణా శాఖ ముమ్మర తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీలలో భాగంగా కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి (డిటిఓ) టి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. నిబంధనలను ఉల్లంఘించి పరిమితికి మించి లోడ్‌తో వెళ్తున్న మూడు భారీ వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. క్వారీ నిర్వాహకులు, భారీ వాహనాల యజమానులు ఎవరూ కూడా వాహనాలలో ఓవర్‌లోడ్ రవాణా చేయకూడదని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవిఐ) శంకర్ నారాయణ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఏఎంవి ఐ) రఫీ, కృష్ణ తేజ, రవాణా శాఖ కానిస్టేబుళు మరియు హోంగార్డులు పాల్గొన్నారు.

# పనసపండ్ల మాటున రూ. 1.93 కోట్ల అక్రమ గంజాయి రవాణా భగ్నం

పక్కా ప్లాన్‌తో అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు చేసిన కామారెడ్డి పోలీసులు!

కామారెడ్డి పోలీసుల అప్రమత్తత..387.128 కిలోల భారీ గంజాయి సీజ్...

ముగ్గురు నిందితులు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు.. అశోక్ లేలాండ్ వాహనం, మొబైల్స్, నగదు స్వాధీనం!

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,









**కామారెడ్డి ప్రతినిధి జూన్ 21. (ప్రజాజ్యోతి)** సమాజ రక్షణే ధ్యేయంగా, ప్రజలు ముఖ్యంగా యువత భవిష్యత్తే శ్వాసగా కామారెడ్డి పోలీసులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు 'ఆపరేషన్ కవచ్' పేరుతో జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు, నాకాబందీలు, ప్రత్యేక నిఘా చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో స్మగ్లర్లు ఎంత తెలివిగా ప్లాన్ మార్చి అక్రమ రవాణాకు పాల్పడినప్పటికీ.. పోలీసుల చాకచక్యం, కర్తవ్య దీక్ష ముందు వారి ఆటలు సాగవు అని ఈ సంఘటన నిధర్శనం. పోలీసుల పక్కా వ్యూహంతో సుమారు రెండు కోట్ల రూపాయాల విలువైన భారీ గంజాయి స్వాధీనమవ్వడమే కాకుండా, ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితులు అరెస్ట్.కేసు వివరాల్లోకి వెళ్తే...... తేది 20-06-2026 న ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుండి మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంతానికి భారీ మొత్తంలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దేవున్‌పల్లి పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, దిశానిర్దేశంలో, పక్కా ప్లాన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కామారెడ్డి డియస్పి మధుసూధన్ పర్యవేక్షణలో కామారెడ్డి రూరల్ సిఐ శ్రీధర్, దేవనపల్లి యస్ ఐ రంజిత్, బీబీపేట్ ఎస్ఐ కె. విజయ్, పిట్లం ఎస్ఐ బి. అంజనేయులు, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్ మరియు సిబ్బందితో కూడిన ఐదు ప్రత్యేక బృందాలు అప్రమత్తమై జిల్లా రహదారులను వాహనాల తనిఖీతో ప్రతీ వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇలా ఉండగా జాతీయ రహదారి-44 పై క్యాసంపల్లి గ్రామ శివారులోని రాయల్ ధాబా సమీపంలో చేస్తున్న తనిఖీలలో సాయంత్రం 6 గం.ల సమయములో అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనం అనుమనస్పదముగా కనిపించింది. వెంటనే అప్రమాత్తమై విచారించగ వాహనంలో ఉన్న వారి మాటలకు చేస్తున్న పనసపండ్ల వ్యాపారానికి, వాహనంలో ఎలాంటి అమరిక లేకుండా చిందరవందరగా పడవేసి ఉన్న పనస పండ్ల వరుస క్రమానికి పొంతన లేకపోవడముతో వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఈ భారీ గంజాయి అక్రమ రవాణా బయటపడింది. ఒడిశా రాష్ట్రం నుండి మహారాష్ట్రలోని నాసిక్ కి వాహనం పైభాగంలో పనసపండ్లు ఉంచి ఎవరికి అనుమానం రాకుండా వాటి కింద సంచుల్లో భారీ మొత్తంలో నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుండి గంజాయిని సేకరించి మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్నట్లు అంగీకరించారు. అధిక లాభాలు పొందాలనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా మొత్తం 387.128 కిలోల గంజాయి లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.1,93,56,400/-గా ఉంటుంది.

**అరెస్టు చేసిన నిందితులు:**

1. షేక్ కరిముల్లా ఏ కరీం,వ: 41 సం, నిజామాబాద్ జిల్లా.
2. గైని సుభాష్, వ: 35 సం, నిజామాబాద్ జిల్లా.
3. షేక్ రహీమ్, వ: 50 సం, నిజామాబాద్ జిల్లా.

**స్వాధీనం చేసుకున్న వివరాలు**

1.387.128 కిలోల గంజాయి 2. అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనం 3. రెండు ఫోన్లు 4. నగదు రూ.500/-, 5. పనసపండ్లు ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోంది. గంజాయి సరఫరా గొలుసు, ఆర్థిక లావాదేవీలు మరియు ఈ అక్రమ రవాణా ముఠాలో పాల్గొన్న ఇతర వ్యక్తుల పాత్రపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతుంది అని జిల్లా ఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మాట్లాడుతూ..., "మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినయోగం యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తుంది. జిల్లాలో డ్రగ్స్ మాఫియాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగిస్తున్నాం. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా నిల్వలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా నిల్వల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీస్ అధికారులకు లేదా డయల్ 100 కు సమాచారం అందించగలరు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ గంజాయి అక్రమ రవాణా ముఠాను పట్టుకొనడములో చకచక్యముగా వ్యవహరించిన కామారెడ్డి డియస్పి మధుసూధన్, కామారెడ్డి రూరల్ సిఐ శ్రీధర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రామన్ దేవనపల్లి యస్ ఐ రంజిత్, బీబీపేట్ ఎస్ఐ కె. విజయ్, పిట్లం ఎస్ఐ బి. అంజనేయులు, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినంధించారు.

# యూరియా యాప్ పై రైతుల ఆందోళన





**-- యూరియా యాప్ ను తక్షణమే తొలగించాలి**

**-- ఘటన స్థలానికి చేరుకున్న ఏడిఏ**

**రామారెడ్డి జూన్ 21 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామంలో ఆదివారం గ్రామ ప్రజలు యూరియా ఆప్ ను తొలగించి పాత విధానం పద్ధతిలో యూరియాను పంపిణీ చేయవలసిందిగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియా యాప్ ను తీసేసి గతంలో మాదిరిగా యూరియా సప్లై యధావిధిగా ప్రతి రైతుకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేశారు. ఈ యొక్క యాప్ ద్వారా నిరక్షరాసులైన రైతులు అదేవిధంగా స్మార్ట్ ఫోన్ లేని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ యాప్ ద్వారా నిమిషాల వ్యవధిలోని బ్యాగులు స్లాట్ బుక్ అవుతున్నాయని ఏమీ తెలియని రైతులకు ఈ యొక్క యాప్ అవగాహన లేనందున ప్రభుత్వం తక్షణమే స్పందించి యధావిధిగా యూరియా పంపిణీ చేసే విధంగా కార్యచరణ రూపొందించాలని రైతురు డిమాండ్ చేశారు. తక్షణమే స్పందించిన వ్యవసాయ శాఖ అధికారిని ఏడీఏ రైతుల ధర్నా వద్దకు చేరుకొని రైతులకు నచ్చజెప్పి ప్రభుత్వానికి మీ యొక్క సలహాలు సూచనలు పంపడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులు సహకరించాలని వ్యవసాయ సిబ్బందికి సహకరిస్తే యూరియా సప్లై మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామారెడ్డి క్లస్టర్ ఏఈఓ రాకేష్ మినుకుల, బిపార్టీ నాయకులు గరీజాల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గంగారాం, ప్రసన్న కుమార్, సీనియర్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేదన కేసులో ఎస్ ఐ ప్రతిభ

**ఎస్ పి చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న ఎస్ ఐ కొండా విజయ్**

**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 21** కామారెడ్డి పరిసర ప్రాంతాలలో గంజాయి సరఫరా జరుగుతుందన్న సందేశంతో ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణాను పట్టుకొని నిండితులను పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన బిబిపేట ఎస్సై కొండా విజయ్ ను ఎస్పీ రాజేష్ చంద్ర అభినందన రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కొండా విజయ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు.. ఎస్పీ ప్రోత్సాహం తమ బాధ్యతను మరింత పెంచిందని ఆయన తెలిపారు. యువత ఇలాంటి అసంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని ఇలాంటి గంజాయి పదార్థాలకు బానిస కావద్దని తెలియజేశారు. ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తామని




ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 21**బీబీపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు వివిధ నాయకులతో జులై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని వివిధ గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించి చర్చించడం జరిగినది. అదేవిధంగా గో టు విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట రాములు కోరారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని పెద్ద ఎత్తున జండాల ఆవిష్కరించాలని జండా గద్దె లేనిచోట కొత్త గద్దెలు నిర్మించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట ఎమ్మార్పీఎస్ నాయకులు పోశయ్య, మల్కాపూర్ నర్సింలు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**నాగిరెడ్డిపేట్,జూన్21(ప్రజాజ్యోతి);**వారంతా ఒక్కచోట కలిసి చదువుకున్నారు. ఇప్పుడు వారంతా వివిధ వృత్తులు, ఉద్యోగాలు, పనులతో బిజీగా మారిపోయారు. చాలా కాలం తర్వాత ఆ పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి సందడి చేశారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వారంతా ఒకచోటకు చేరి గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు.30 ఏళ్ల తర్వాత వారంతా పాఠశాల జీవితంలో జరిగిన తమ అనుభవాలు, అనుభూతులను గుర్తు చేసుకున్నారు.అందరూ ఇలా కలుసుకోవడం వల్ల స్నేహం బలోపేతమవుతుందని వారు తెలిపారు.పూర్వ విద్యార్థులు రమేష్, అశోక్, దత్తురాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, అసిఫ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పర్యటన

**-- మదన్మోహన్ రావు**



**రామారెడ్డి జూన్ 21 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారు.గొల్లపల్లి గ్రామములో నూతన సీసీ రోడ్ పనులతో పాటు,మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ,మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగుళ్ల ప్రవీణ్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రంగు రవీందర్ గౌడ్, జనరల్ కాంగ్రెస్ నాయకులు అమ్ముల పశుపతి,రామారెడ్డి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్,ఇసన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య, గొల్లపల్లి సర్పంచ్ కిషన్ యాదవ్,ఉప సర్పంచులు,హనుమయాల నవీన్, తుమ్మల రమేష్, మధు సుదన్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ల్యాగల ప్రసాద్, రామారెడ్డి టౌన్ అధ్యక్షులు నామాల రవి,బీసి సెల్ మండల అధ్యక్షుడు 14వ వార్డు సభ్యుడు జెసిబి శేఖర్,మండల యూత్ అధ్యక్షుడు,మహిళా అధ్యక్షురాలు దండబోయిన అంజవ్వ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావూఫ్, మండల సీనియర్ నాయకులు కామారెడ్డి రవి గౌడ్,గాండ్ల నర్సింలు, తూర్పు రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొంటారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం







**రామారెడ్డి జూన్ 21 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో 5:30 బ్యాచ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఆసనాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ యోగాతో మంచి ఆరోగ్యాన్ని సాధించవచ్చు అని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు యోగా ఆసనాలను అభ్యసించారు. ఈ సందర్భంగా యోగా అనేది భారతీయ సనాతన సంస్కృతికి ప్రతీక అని,యోగాను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేసి భారత ఔన్నత్యాన్ని చాటాల్సిన అవసరం ఉందని అన్నారు.యోగ సాధన శారీరక, మానసిక ఆరోగ్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. యోగా దివ్య ఔషధంలా పనిచేసి ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవితాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5:30 బ్యాచ్ సభ్యులు, క్రీడాకారులు, యోగ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఎమ్మెల్యే మదన్ మోహన్

## బ్రాహ్మణపల్లి గ్రామంలో పేద కుటుంబ వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

### ప్రజాసేవలో మరో మానవతా కార్యక్రమం



**కామారెడ్డి రూరల్ జూన్ 21 (ప్రజా జ్యోతి):**ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ, అవసరమైన ప్రతి సందర్భంలో అండగా ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బొంది శివరాజ్ కుమార్తె వివాహ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ సహకారంతో పుస్తె మట్టెలు అందజేయడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వివాహం వంటి శుభకార్యానికి అవసరమైన సమయంలో ఎమ్మెల్యే అందించిన సహకారం జీవితాంతం మరువలేనిదని వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడిలా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల బాధలను తన బాధగా భావించి, వారి ఆనందాల్లో భాగస్వామి అవుతూ, ఆపదలో ఆదుకుంటూ సేవాభావంతో పనిచేస్తున్న నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు ప్రోత్సాహం, వైద్య సహాయం, సామాజిక సేవా కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు వంటి అనేక కార్యక్రమాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతరం చేపడుతున్నారని నాయకులు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కార మార్గం చూపిస్తున్న ప్రజానాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమమే పరమావధిగా భావిస్తూ, ప్రతి ఇంటి ఆపదలో అండగా నిలిచి, ప్రతి కుటుంబం సంతోషంలో భాగస్వామిగా మారుతున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ సేవా కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమం, సేవ అనే మూడు లక్ష్యాలతో ముందుకు సాగుతున్న ఆయన ప్రజా నాయకుడిగా మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

# టీజీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీడబ్ల్యూ (జి), కామారెడ్డిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

## "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" థీమ్‌తో విద్యార్థినులు, అధ్యాపకుల ఉత్సాహభరిత పాల్గొనడం







**కామారెడ్డి, రూరల్ జూన్ 21 (ప్రజా జ్యోతి):** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీజీఎస్‌డబ్ల్యూ ఆర్ డీసీడబ్ల్యూ (జి), కామారెడ్డి కళాశాలలో ఆదివారం ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణం యోగా సందేశాలతో మార్మోగగా, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, ఎన్‌ఎస్‌ఎస్ స్వచ్ఛంద సేవకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాపై తమ ఆసక్తిని చాటిచెప్పారు.కార్యక్రమం ప్రారంభంలో అతిథులకు ఘన స్వాగతం పలికి, అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సంవత్సరం "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా ' అనే అంశాన్ని ప్రధానంగా తీసుకుని, యోగా ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో అధ్యాపకులు వివరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, ఆరోగ్యవంతమైన జీవన విధానానికి మార్గదర్శకమని అన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, భుజంగాసనం, వజ్రాసనం, శవాసనం వంటి పలు యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధన నిర్వహించారు. విద్యార్థినులు ప్రతి ఆసనాన్ని క్రమశిక్షణతో అభ్యసించి అందరినీ ఆకట్టుకున్నారు.ఎన్‌ఎస్‌ఎస్ స్వచ్ఛంద సేవకులు వేదికపై యోగా ప్రదర్శనలు ఇస్తూ యోగాతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. కళాశాల అధ్యాపకులు కూడా విద్యార్థినులతో కలిసి యోగా సాధనలో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా యోగా మన సంస్కృతిలో భాగమని, ప్రతి ఒక్కరూ దానిని దైనందిన జీవితంలో అలవాటు చేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థినులు కూడా యోగాను తమ నిత్యజీవితంలో భాగంగా చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.చివరగా కృతజ్ఞతా ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది. యోగా ద్వారా ఆరోగ్యకరమైన, ఆనందకరమైన, ఒత్తిడి లేని జీవితం సాధ్యమని సందేశాన్ని అందిస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా యాప్‌ను రద్దు చేయాల్సిందే..

## రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి



**బాన్సువాడ :** యూరియా యాప్ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని, తక్షణమే యూరియా యాప్ ను ఎత్తివేసి పాత పద్ధతిలోనే రైతులకు యూరియాను సరఫరా చేయాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల్లో మోస పూరితమైన హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక రైతులను విస్మరిస్తున్నారని దుయ్యబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు సరిపడ యూరియా పుష్కలంగా లభించిదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం రైతులు చెప్పులు లైన్లో పెట్టే పరిస్థితి దాపురించిందని అన్నారు. వ్యవసాయ సలహాదారుడిగా ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్‌గా ఉన్న కాసుల బాల్ రాజ్ ప్రభుత్వానికి ఎం సలహాలు ఇస్తున్నారని ప్రశ్నించారు. యాప్ వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా ఇక్కడి నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. రైతులకు రావాల్సిన మూడు విడతల రైతు బరోసా నిధులను ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి సర్కారు రైతులకు క్షమాపనలు చెప్పాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను రాజుగా చేయడమే లక్ష్యంగా గత సీఎం అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తే ఇప్పటి సీఎం రేవంత్‌రెడ్డి రైతుల నడ్డి విరిచే పథకాలను అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో నిజాంసాగర్లో లో నీళ్లు లేక రైతులు సాగు నీటి కోసం ఇబ్బందులు పడుతుంటే కాళేశ్వరం నీటిని నిజాంసాగర్లోకి తీసుకొచ్చి నిజాంసాగర్ ఆయకట్టు రైతులకు పుష్కలంగా సాగు నీరు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన ప్రజలు, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, యూరియా యాప్ ను ఎత్తేసి, పాత పద్ధతిలోనే రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యానికి కొర్రీలు పెట్టకుండా అన్ని రకాల వరి పంటలకు బోనస్ ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నాయిని మొగులయ్య, బోడ రామచందర్, గులేపల్లి మొగులయ్య, మన్నే అనిల్, సాయిబాబా, లక్ష్మణ్, భరత్, షరీఫ్, ఎల్లయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా జగ్గ బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నిక



**సదాశివనగర్, జూన్ 21 (ప్రజాజ్యోతి)**కాంగ్రెస్ పార్టీ సదాశివనగర్ గ్రామ అధ్యక్షుడిగా జగ్గ బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైపాల్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఈ ఎన్నిక స్వాగతించిన గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు. తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య. మాజీ ఎంపీపీ గాదరి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ సాంగ్య నాయక్, మండల యూత్ అధ్యక్షుడు శ్యాం బాబు. ఉప సర్పంచ్ కుందేన ప్రవీణ్, మాజీ అధ్యక్షులు చిందం రాజయ్య, మాజీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఏఎంసి అస సురేష్, సీనియర్ నాయకులు, ఆస రాజు, పిఎసిఎస్ చైర్మన్ గంగాధర్. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 21** బీబీపేట మండలంలోని తుజాల్ పూర్ గ్రామంలో తుమ్మ కూచయ్య ఇంటికి అగ్ని ప్రమాదం సంపాదించిందని డయల్ 100 ద్వారా సమాచారం తెలుసుకున్న యస్ ఐ కొండా విజయ్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సిబ్బంది మరియు గ్రామస్తుల సహకారంతో అట్టి మంటలను అదుపులోకి తీసుకొని పూర్తిగా ఆర్థిక వేయడం జరిగింది. అలాగే మంటలను చుట్టుపక్కల వాళ్ళ ఇండ్లలోకి వ్యాపించకుండా ఉండేందుకు జెసిబి సహాయంతో ఇంటి పై కప్పు పై ఉన్న గూన పెంకలను తొలగించడం జరిగింది. ఈ సంఘటన వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అని తెలిపారు.

# గీత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేయాలి

**తెలంగాణ కల్లుగీత సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు**



**కామారెడ్డి రూరల్ జూన్ 21 (ప్రజా జ్యోతి):**తెలంగాణ కల్లుగీత సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్ను కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, జిల్లా కార్యదర్శి లింగాల రాజబాబు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినందించారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది గీత కార్మికులు తమ సంప్రదాయ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కల్లుగీత సహకార అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా గీత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే గీత వృత్తిని ఆధునికీకరించేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలు, ఆధునిక పరికరాల వినియోగంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. గౌడ కులానికి చెందిన యువతను గీత వృత్తివైపు ఆకర్షించే విధంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్వయం ఉపాధి అవకాశాలు, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు.గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడతామని చైర్మన్ మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.గీత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కార్పొరేషన్ వేదికగా మరింత వేగం చేకూరాలని, సంప్రదాయ వృత్తులకు పునర్వైభవం తీసుకురావడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు.ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరగగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టనున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ చైర్మన్‌కు మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమెరికా వీసా నిబంధనల్లో మార్పు.. కొత్త విధానం ఇలా!



అమెరికా ప్రభుత్వం అంతర్జాతీయ విద్యార్థుల వీసా నిబంధనల్లో ఒక పెద్ద మార్పును తీసుకురావాలని నిర్ణయించింది. ఈ మార్పు అమల్లోకి వస్తే.. యూఎస్‌లో చదువుతున్న విదేశీ విద్యార్థుల జీవితంపై, ముఖ్యంగా భారతీయ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం అమెరికాలో ఫీ-1 వీసాతో చదువుతున్న విద్యార్థులు 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' అనే విధానంలో ఉంటారు. ఈ విధానం ప్రకారం.. విద్యార్థులు తమ కోర్సు పూర్తయ్యే వరకు అమెరికాలో ఉండవచ్చు. అంటే చదువు కొనసాగుతున్నంత కాలం వారు వీసా పొడిగింపు కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉండదు. కోర్సు మార్చుకోవడం, యూనివర్సిటీ మారడం లేదా ఉన్నత చదువులకు వెళ్లడం కూడా సులభంగా జరుగుతుంది.

కానీ.. కొత్త ప్రతిపాదన ప్రకారం, ఈ సౌలభ్యం తగ్గే అవకాశం ఉంది. అమెరికా ప్రభుత్వం విద్యార్థులకు ముందుగా నిర్ణయించిన గడువుతో మాత్రమే ప్రవేశ అనుమతి ఇవ్వాలని భావిస్తోంది. సాధారణంగా ఇది నాలుగు సంవత్సరాల వరకు ఉండవచ్చని చెబుతున్నారు. ఆ గడువు పూర్తయిన తర్వాత అమెరికాలో కొనసాగాలంటే విద్యార్థులు తప్పనిసరిగా ఖూజ×ూ ద్వారా పొడిగింపు కోసం దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అమెరికా ప్రభుత్వం ఈ మార్పును తీసుకురావడానికి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం కారణం అని చెబుతోంది. ఎందుకంటే.. ప్రస్తుతం ఉన్న విధానంలో కొంతమంది విద్యార్థులు వీసా గడువు దాటినా దేశంలోనే కొనసాగుతున్నారని, వారిని ట్రాక్ చేయడం కష్టమవుతోందని అధికారులు భావిస్తున్నారు. అందుకే మరింత కఠినమైన, స్పష్టమైన నియంత్రణ వ్యవస్థ అవసరమని ప్రభుత్వం అంటోంది. అయితే ఈ నిర్ణయంపై.. విద్యా రంగం, ఇమ్మిగ్రేషన్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త విధానం వల్ల విద్యార్థులు తరచూ పొడిగింపుల కోసం దరఖాస్తు చేయాల్సి వస్తుంది. దీనివల్ల పేపర్‌వర్క్ పెరగడం, ఆలస్యం జరగడం, చదువులో అంతరాయం కలగడం వంటి సమస్యలు ఎదురవుతాయని వారు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా భారతీయ విద్యార్థులపై ఈ మార్పు ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎందుకంటే భారతదేశం నుంచి అమెరికాకు ఎక్కువమంది చదువుకోవడానికి వెళు ్తన్నారు. కొందరు భారతీయ విద్యార్థులు పీహెచ్‌డీ, రీసెర్చ్ కోర్సులు ఇక్కడే చేస్తారు. దీనికోసం ఐదు నుంచి ఏడేళ్లు అక్కడే ఉండాల్సి వస్తుంది. వీరంతా కొత్త నిబంధనల ప్రకారం.. మధ్యలో తప్పనిసరిగా పొడిగింపులు తీసుకోవాల్సి వస్తుంది. అదనంగా.. చదువు పూర్తైన తర్వాత ప్రస్తుతం ఉన్న 60 రోజుల గ్రేస్ పీరియడ్‌ను 30 రోజులకు తగ్గించే ప్రతిపాదన కూడా ఉంది. ఇది అమల్లోకి వస్తే.. అమెరికాలో చదువు పూర్తయిన వారు ఉద్యోగాలు వెతకడానికి సమయం సరిపోదు. దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

# జగ్గుతండలో ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం.

### యునాని వైద్యాధికారి శంకర్ నాయక్




**బయ్యారం,జూన్ 21. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోని యునాని వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్,యోగ ట్రైనర్ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వేంకట కృష్ణ,బయ్యారం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ మాట్లాడుతూ యోగను భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని,ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగను భాగం చేసుకుంటే శారీరక,మానసిక ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని వారు తెలిపారు.డాక్టర్ శంకర్ మాట్లాడుతూ నేటి ఒత్తిడి జీవనశైలిలో యోగ ఉత్తమ పరిష్కార మార్గమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ కుమార్,మాజీ ఎంపిపి కిషన్ నాయక్,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ నీలిమ,ఏఎన్ఎం సమ్మక్క,ఆశా కార్యకర్తలు,బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ నుండి తెలంగాణకు రావాలనుకుంటున్న 891 మంది ఉద్యోగుల విషయంలో పునరాలోచించాలి

### యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్



రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడిన ఉద్యోగులను తిరిగి తెలంగాణకు పంపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేఖ సంఖ్య GAD 01-APSR0BIF(INST)/26, తేదీ 17.06.2026 ద్వారా (891) మంది ఉద్యోగులను వివిధ కారణాలతో తెలంగాణకు పంపడానికి రాష్ట్ర ప్రభుత్వ సమ్మతిని కోరిన విషయం తెలిసింది. ఈ అంశంపై ్ఎచీ+ూం' యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ సమీక్షించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయాలని కోరుతోంది. ప్రత్యేకంగా, రాష్ట్ర విభజనకు ముందు (2014కు ముందు) నియమించబడిన ఉద్యోగులకే ఈ ఆప్షన్ వర్తింపజేయాలని యూనియన్ అభిప్రాయపడుతోంది. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో నియమించబడిన ఉద్యోగులు తెలంగాణకు రావడానికి అర్హులు కారని స్పష్టం చేసింది. అయితే, సానుభూతి నియామకాల విషయంలో, వారి తల్లిదండ్రులు తెలంగాణకు చెందినవారైతే, అలాంటి ఉద్యోగులకు తెలంగాణకు వచ్చే అవకాశం కల్పించాలని యూనియన్ సూచించింది. అలాగే, తెలంగాణ స్థానికులకు మరియు ఫీడర్ కేడర్ ఉద్యోగులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి సమ్మతి తెలపాలని ్ఎచీ+ూం' యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ అధ్యక్షులు కె. శ్రీకాంత్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వాహనాలకు ఎల్‌నినో దెబ్బ

## సింగిల్ డిజిట్‌కు పరిమితం కానున్న ద్విచక్ర వాహనాలు: ఇక్రా



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు అన్ని రంగాలపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రుతుపవనాలు వచ్చినట్టే వచ్చి వెళ్లిపోవడంతో ఇప్పటి వరకు దేశీయంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురియలేదు. ఈ దెబ్బకు దేశీయ ఆటోమొబైల్ రంగంపై తీవ్రస్థాయిలో ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలున్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనావేస్తున్నది. ప్రధానంగా కార్ల విక్రయాలతోపాటు ద్విచక్ర వాహన అమ్మకాలు సింగిల్ డిజిట్‌కు పరిమితం కానున్నదని వెల్లడించింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ద్విచక్ర వాహన విక్రయాలు 3 శాతం నుంచి 5 శాతం వరకు మాత్రమే వృద్ధి నమోదుకావచ్చునని అంచనావేస్తున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు ధరలు భగ్గుమనడం, మరోవైపు వాహన ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచడం కూడా విక్రయాల వేగానికి కళ్లెం వేయనున్నాయని పేర్కొన్నది. మరోవైపు, ఈ ఏడాది కమోడిటీ ఉత్పత్తుల ధరలు భగ్గుమనడం, వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో కొనుగోలుదారులు వేచిచూసే దోరణి అవలభించే అవకాశాలున్నాయని తెలిపింది. ప్రస్తుతం ద్విచక్ర వాహన ఇండస్ట్రీ ఆశాజనక పనితీరు కనబరుస్తున్నప్పటికీ భవిష్యత్తులో డిమాండ్ పడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించింది. ఈ రంగం పలు సవాళ్లను ఎదుర్కొంటున్నదని, వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, సరఫరా వ్యవస్థ కోసం అధికంగా నిధులు వెచ్చించడంతో వాహన తయారీ సంస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నదని పేర్కొన్నది. ఇంధన ధరలు భగ్గుమనడంతో విద్యుత్తుతో నడిచే వాహనాలకు ఎనలేని డిమాండ్ నెలకొన్నది. మే నెలలో దేశీయంగా 1,72,148 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కిందటేడాది ఇదే నెలలో అమ్ముడైన దాంతో పోలిస్తే 71.7 శాతం అధికం. ఒకే నెలలో ఇంతటిస్థాయిలో అమ్ముడవడం ఇదే తొలిసారి.

# వైభవ్ విధ్వంసానికి కుదేలైన శ్రీలంక..

# ముక్కోణపు వన్డే సిరీస్ టీమిండియాదే..!



ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత ఏ జట్టు జయభేరి మోగించింది. దంబుల్లా వేదికగా జరిగిన ఫైనల్లో శ్రీలంక ఏ జట్టును టీమిండియా చిత్తు చేసింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(94) తుఫాన్ ఇన్నింగ్స్‌తో కుదేలైన లంక.. గట్టిగానే పోరాడింది. వనుజ సహన్(62), సమరవిక్రమ (52)లు అర్ధ శతకాలతో రాణించినా సరిపోలేదు. యశ్ ఠాకూర్(3-45), అనుకుల్ రాయ్(39, 2-42) ఆల్‌రౌండ్ షో తోడవ్వగా 66 పరుగుల తేడాతో టీమిండియా విజేతగా నిలిచింది. మూడు దేశాల వన్డే సిరీస్ ఫైనల్లో టీమిండియా ఏ ధాటికి శ్రీలంక ఏ జట్టు చేతులెత్తేసింది. 378 పరుగుల ఛేదనను ధాటిగా ఆరంభించాలనుకున్న లంకను యశ్ ఠాకూర్(3-45) ఆదిలోనే దెబ్బకొట్టాడు. ఠాకూర్ విజృంభణతో 75కే మూడు వికెట్లు కోల్పోయిన లంకను సమరవిక్రమ(52), రవిందు ఫెర్నాండో(19) అదుకున్నారు. ఈ జోడీని తిలక్ వర్మ విడదీయగా.. సహన్ అరాచ్చిగే(38), వనుజ సహన్(62)లు కాసేపు ప్రతిఘటించారు. అయితే.. విప్రజ్ నిగమ్(), అనుకుల్ రాయ్(39, 2-42) ఆల్‌రౌండ్ షో తోడవ్వగా 66 పరుగుల తేడాతో టీమిండియా విజేతగా నిలిచింది

**వైభవ్ ఊచకోత**

ఫైనల్లో భారత ఏ జట్టు మొదట కొండంత స్కోర్ కొట్టింది. శ్రీలంక బౌలర్లను భయపెడుతూ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(94) కేవలం 11 బంతుల్లోనే అర్ధ శతకంతో చెలరేగాడు. పవర్ ప్లేలోనే వైభవ్ ఊచకోతతో అలవోకగా టీమిండియా నాలుగొందలు కొడుతుందనిపించింది. కానీ, కెప్టెన్ తిలక్ వర్మ(67) మినహా ఎవరూ రాణించలేదు. .మిడిలార్డర్ వైఫల్యం, డెత్ ఓవర్లలో భారత ఆటగాళ్లను లంక పేసర్లు గొప్పగా కట్టడి చేశారు. కుమార్ కుషగ్ర(39), ఆఖర్లో అనుకుల్ రాయ్(39) మెరుపులతో భారత ఏ జట్టు 9 వికెట్ల నష్టానికి 377 పరుగులతో లంకకు సవాల్ విసిరింది.

# 11 వికెట్లతో రెచ్చిపోయిన హెన్రీ..

## భారీ విజయంతో సిరీస్‌లో నిలిచిన న్యూజిలాండ్..!



సొంత గడ్డపై ఇంగ్లండ్‌కు ఘోర పరాభవం ఎదురైంది. లార్డ్స్‌లో ఘన విజయంతో జోరుమీదున్న ఆ జట్టుకు న్యూజిలాండ్ బిగ్ షాకిచ్చింది. కెన్నింగ్టన్ ఓవల్‌లో మ్యాట్ హెన్రీ (5-80-6-29) పేస్ ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు తోకముడిచారు. తొలి ఇన్నింగ్స్‌లోనే దెబ్బకొట్టిన హెన్రీ రెండో ఇన్నింగ్స్‌లోనూ చెలరేగడంతో ఆతిథ్య జట్టు చతికిలపడింది. జో రూట్(77) పోరాడినా.. జోర్డాన్ కాక్స్ చివరి వికెట్‌గా వెనుదిరిగడంతో 253 పరుగుల తేడాతో గెలుపొందిన కివీస్ 1-1తో సిరీస్ సమం చేసింది. కెన్నింగ్టన్ ఓవల్‌లో న్యూజిలాండ్ పంజా విసిరింది. లార్డ్స్‌లో ఎదురైన ఓటమికి బదులు తీర్చుకుంటూ ఇంగ్లండ్‌పై భారీ విజయంతో సిరీస్‌లో నిలిచింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఆతిథ్య జట్టును కూల్చిన మ్యాట్ హెన్రీ కివీస్‌కు చిరస్మరణీయ విక్టరీ అందించాడు. అంతేకాదు దివంగత షేన్ వార్న్ అనంతరం ఓవల్‌లో పది వికెట్లు తీసిన బౌలర్‌గా ఈ పొడగరి పేసర్ రికార్డుకెక్కాడు.

**291 పరుగులకే**

సుదీర్ఘ ఫార్మాట్‌లో నిలకడ తప్పితే ఓటమి ఖాయం అని ఇంగ్లండ్ నిరూపించింది. రెండో టెస్టులో న్యూజిలాండ్‌కు కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో గ్లెన్ ఫిలిప్స్(100) శతకంతో భారీ స్కోర్ కొట్టిన న్యూజిలాండ్.. మ్యాట్ హెన్రీ(5-80) విజృంభణతో ఇంగ్లండ్‌ను 291 పరుగులకే ఆలౌట్ చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో హెన్రీ నికోలస్(121) సెంచరీతో కదం తొక్కగా కివీస్ 362 పరుగులతో ఆతిథ్య జట్టుకు సవాల్ విసిరింది. భారీ ఛేదనలో హెన్రీ(6-29) చెలరేగడంతో రూట్ సేన తట్టుకోలేకపోయింది. జట్టును ఆదుకునేందుకు హ్యారీ బ్రూక్(58), రూట్ ఎంత ప్రయత్నించినా.. మిగతావారు నిలబడలేదు. ఫలితంగా.. ఇంగ్లండ్‌కు 253 పరుగల ఓటమి తప్పలేదు. నిర్ణయాత్మకమైన మూడో టెస్టు జూన్ 25న నాటింగ్‌హమ్‌లో జరుగనుంది.

## స్పోర్ట్స్

# న్యూజిలాండ్‌కు షాక్.. ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్ విజేతగా టీమిండియా..!




ఆసియా క్రీడలకు ముందే భారత మహిళల హాకీ జట్టు అదరగొట్టింది. ప్రతిష్ఠాత్మక ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో తమకు తిరుగులేదని చాటుతూ ట్రోఫీని కొల్లగొట్టింది. ఆదివారం జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత్ రెండోసారి కప్‌ను ఒడిసిపట్టింది. టైటిల్ పోరులో నవ్‌నీత్ కౌర్, సునేలిటా టొప్పోలు చెరొక గోల్ కొట్టగా.. 2-0తో కివీస్ మట్టికరిచింది. ఆక్లాండ్ వేదికగా జరిగిన ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో భారత జట్టు టైటిల్ పట్టేసింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను టీమిండియా 2-0తో ఓడించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో నవనీత్ కౌర్ 4వ నిమిషంలోనే తొలి గోల్ కొట్టగా భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఖాతా తెరిచేందుకు కివీస్ జట్టు ఎంతగానో ప్రయత్నించినా భారత డిఫెండర్లు ఏమాత్రం అవకాశమివ్వలేదు. ప్రత్యర్థికి షాకిస్తూ సునేలిటా టొప్పో 15వ నిమిషంలో గోల్‌తో టీమిండియా స్పష్టమైన ఆధిపత్యం చెలాయించింది. ఫైనల్లో అద్భుతంగా రాణించిన ఫార్వర్డ్ లల్రేమ్సియామి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికైంది. టోర్నీ ఆసాంతం గొప్పగా ఆడిన దీపిక ఆరు గోల్స్‌తో అమెరికా ప్లేయర్ అష్లే సెస్సాతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును పంచుకుంది.

# యుక్త వయస్సులో ఉన్నప్పుడు చాలా మంది నిర్లక్ష్యం చేసే విషయాలు ఇవే.. పెద్దయ్యాక వ్యాధులకు దారి తీస్తాయి..



యువకుల్లో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం సాధారణంగా కనిపించే విషయం. ఇప్పుడేం కాదు, తర్వాత చూసుకుంటాం అనే భావనతో చాలామంది తమ ఆహారం, నిద్ర, ఒత్తిడి వంటి అంశాలను పట్టించుకోరు. అయితే 20 ఏళ్ల వయస్సులో చేసే చిన్న చిన్న తప్పులు 40 ఏళ్లకు చేరుకునే సమయానికి పెద్ద ఆరోగ్య సమస్యలుగా మారే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ ఆరోగ్యం, శక్తి స్థాయిలు, మానసిక ఆరోగ్యం, జీవక్రియలపై ఈ అలవాట్లు దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. జీర్ణవ్యవస్థ ఆరోగ్యం శరీరంలోని అనేక కీలక వ్యవస్థలకు పునాది వంటిదని నిపుణులు పేర్కొంటున్నారు. శక్తి, మానసిక స్థితి, చర్మ ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, ఏకాగ్రత వంటి అంశాలు కూడా పేగుల ఆరోగ్యంతో ముడిపడి ఉంటాయి. అందువల్ల చిన్న వయస్సు నుంచే జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవడం అవసరం.

### నిద్ర, ఒత్తిడి, వ్యాయామం..

నిద్ర విషయంలో చాలామంది చేసే పొరపాటు రాత్రిళ్లు తక్కువగా నిద్రపోయి, తర్వాత ఎప్పుడో ఆ లోటును పూడ్చుకోవచ్చని భావించడం. అయితే కోల్పోయిన నిద్రను పూర్తిగా తిరిగి పొందడం సాధ్యం కాదని నిపుణులు చెబుతున్నారు. నిరంతరం నిద్రలేమితో బాధపడటం జీవసంబంధ వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు జీవక్రియ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక ఒత్తిడి కూడా శరీరానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలిక మానసిక ఒత్తిడి పేగుల పనితీరుపై ప్రభావం చూపడమే కాకుండా మొత్తం శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఒత్తిడిని నియంత్రించేందుకు ధ్యానం, యోగా, వ్యాయామం వంటి పద్ధతులు ఉపయోగపడతాయి. 20 ఏళ్ల వయస్సులో తీసుకునే ఆహారపు అలవాట్లు భవిష్యత్తులో ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు ఒక్కసారిగా రావు. సంవత్సరాల పాటు కొనసాగిన అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ఫలితంగా అవి నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి.

### ఫైబర్, ఆరోగ్యకరమైన జీవనశైలి..

పీచు పదార్థాలు (ఫైబర్) తగిన మోతాదులో తీసుకోకపోవడం కూడా ఒక ప్రధాన సమస్యగా నిపుణులు గుర్తిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలామంది రోజుకు అవసరమైన దానికంటే చాలా తక్కువ ఫైబర్ మాత్రమే తీసుకుంటున్నారు. ఫైబర్ సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు గుండె జబ్బులు, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, 20 ఏళ్ల వయస్సులోనే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. సమతుల ఆహారం, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ, క్రమం తప్పకుండా వ్యాయామం, పీచు పదార్థాలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు దీర్ఘకాలిక ఆరోగ్యానికి బలమైన పునాదిగా నిలుస్తాయి.

# థైరాయిడ్ సమస్యలు ఉన్నవారికి మేలు చేసే ఆహారాలు ఇవే..

థైరాయిడ్ గ్రంథి పరిమాణంలో చిన్నదైనా శరీరంలోని అనేక ముఖ్యమైన ప్రక్రియలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. జీవక్రియ (మెటబాలిజం), శక్తి స్థాయిలు, గుండె ఆరోగ్యం, శరీర ఉష్ణోగ్రత, మానసిక స్థితి, జుట్టు ఆరోగ్యం, హార్మోన్ల సమతుల్యత వంటి అంశాలు థైరాయిడ్ పనితీరుపై ఆధారపడి ఉంటాయి. థైరాయిడ్ సక్రమంగా పనిచేయాలంటే కొన్ని ముఖ్యమైన పోషకాలు శరీరానికి తగిన మోతాదులో అందడం అవసరం. ఈ పోషకాల లోపం థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తి, వినియోగం, క్రియాశీలతపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. సెలీనియం థైరాయిడ్ గ్రంథిని రక్షించడంలో, థైరాయిడ్ హార్మోన్లను క్రియాశీల రూపంలోకి మార్చడంలో సహాయపడుతుంది. బ్రెజిల్ నట్స్, ట్యూనా చేప, సన్‌ఫ్లవర్ గింజలు, మష్రూమ్స్‌లో ఇది సమృద్ధిగా లభిస్తుంది.



### అయోడిన్, ఐరన్, జింక్..

అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ల తయారీకి అత్యంత అవసరమైన ఖనిజం. అయోడైజ్డ్ ఉప్పు, సముద్రపు పచ్చి మొక్కలు (సీ వీడ్), రొయ్యలు, కాడ్ చేప, గుడ్లు మంచి వనరులు. ఐరన్ శరీరం థైరాయిడ్ హార్మోన్లను సమర్థవంతంగా వినియోగించుకోవడంలో సహకరిస్తుంది. రాజగిరా (అమరాంత్), గుమ్మడికాయ గింజలు, గుడ్డు పచ్చసొన, ఆకుకూరల్లో ఇది ఎక్కువగా ఉంటుంది. జింక్ థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి తోడ్పడటంతోపాటు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. శనగలు, గుమ్మడికాయ గింజలు, జీడిపప్పు, హెంప్ గింజలు, ఓయిస్టర్ల ద్వారా జింక్ పొందవచ్చు. టైరోసిన్ అనే అమైనో ఆమ్లం థైరాయిడ్ హార్మోన్ల తయారీలో ఉపయోగపడుతుంది. గుడ్లు, చికెన్, చేపలు, పనీర్, నువ్వుల గింజలు టైరోసిన్‌కు మంచి మూలాలు.

### విటమిన్ డి, ఎ, బి విటమిన్లు..

విటమిన్ డి థైరాయిడ్ పనితీరుపై ప్రభావం చూపడంతోపాటు రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. సాల్మన్, సార్డిన్ చేపలు, గుడ్డు పచ్చసొన, యూవీ కిరణాలకు గురిచేసిన మష్రూమ్స్, ఫోర్టిఫైడ్ పాల ఉత్పత్తుల్లో ఇది లభిస్తుంది. మెగ్నీషియం క్రియారహిత థైరాయిడ్ హార్మోన్లను క్రియాశీల రూపంలోకి మార్చడంలో సహాయపడుతుంది. బాదం, పాలకూర, అవకాడో, బ్లాక్ బీన్స్, గుమ్మడికాయ గింజలు మంచి వనరులు. విటమిన్ ఎ థైరాయిడ్ హార్మోన్ల జీవక్రియను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చిలగడదుంపలు, క్యారెట్లు, ఎర్ర క్యాప్సికం, కాలేయం (లివర్)లో ఇది సమృద్ధిగా ఉంటుంది. బి-విటమిన్లు శక్తి ఉత్పత్తి, జీవక్రియ ప్రక్రియలకు అవసరం. ఇవి థైరాయిడ్ నియంత్రించే ముఖ్యమైన శారీరక విధులకు మద్దతు ఇస్తాయి. న్యూట్రిషనల్ ఈస్ట్, పప్పుధాన్యాలు, సాల్మన్ చేప, ఆకుకూరల్లో బి-విటమిన్లు లభిస్తాయి. అయితే ఈ పోషకాలు థైరాయిడ్ ఆరోగ్యానికి ఉపయోగకరమైనప్పటికీ, ఇప్పటికే థైరాయిడ్ సంబంధిత సమస్యలు ఉన్నవారు లేదా ఆహారంలో పెద్ద మార్పులు చేయాలనుకునేవారు వైద్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# రోజూ కాకుండా అప్పుడప్పుడు పొగ తాగినా నష్టమే.. ఏమీ కాదని అనుకోవద్దు..



ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలిసిన విషయమే. అయితే చాలామంది రోజూ సిగరెట్లు తాగే వారికే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, అప్పుడప్పుడు మాత్రమే సిగరెట్ తాగితే పెద్దగా హాని ఉండదని భావిస్తుంటారు. కానీ అరుదుగా లేదా సామాజిక సందర్భాల్లో మాత్రమే ధూమపానం చేసినా శరీరంపై ప్రతికూల ప్రభావాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటీవల వెలువడిన పరిశోధనలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పొగాకు పొగలో 7 వేలకుపైగా రసాయనాలు ఉంటాయి. వీటిలో అనేక క్యాన్సర్ కారకాలు, విషపూరిత పదార్థాలు కూడా ఉంటాయి. రోజూ ధూమపానం చేసే వారితో పోలిస్తే అప్పుడప్పుడు సిగరెట్ తాగే వారి పొగాకు మోతాదు తక్కువగా ఉంటుంది. అయితే ఈ హానికర పదార్థాల ప్రభావాన్ని శరీరం వేరు చేసి గుర్తించదు. తక్కువ మోతాదులోనైనా పొగాకు పొగ శరీర అవయవాలపై ప్రభావం చూపిస్తుంది.

### గుండె, రక్తనాళాలపై ప్రభావం..

ధూమపానం వల్ల అత్యంత త్వరగా ప్రభావితమయ్యే వ్యవస్థల్లో గుండె, రక్తనాళాల వ్యవస్థ ఒకటి. సిగరెట్ తాగిన కొద్ది నిమిషాల్లోనే నికోటిన్ రక్తనాళాలను కుచించికుపోయేలా చేస్తుంది. గుండె వేగం పెరగడంతోపాటు రక్తపోటు కూడా అధికమవుతుంది. మరోవైపు కార్బన్ మోనాక్సైడ్ రక్తంలో ఆక్సిజన్ మోతాదును తగ్గించి గుండెపై అదనపు భారం మోపుతుంది. పరిశోధనల ప్రకారం రోజుకు కొన్ని సిగరెట్లు మాత్రమే తాగే వారిలో కూడా గుండె జబ్బుల ప్రమాదం ధూమపానం చేయని వారితో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా ఉంటుంది. అప్పుడప్పుడు ధూమపానం చేయడం వల్ల గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలాగే రక్తనాళాల లోపలి పొర దెబ్బతినడం, ధమనుల్లో అడ్డంకులు వేగంగా ఏర్పడటం, రక్తం గడ్డకట్టే అవకాశం పెరగడం వంటి మార్పులు సంభవిస్తాయి. ఈ సమస్యలు మొదట్లో ఎలాంటి లక్షణాలు కనిపించకుండానే ప్రారంభమయ్యే అవకాశం ఉంటుంది.

### ఊపిరితిత్తులు సైతం..

ఊపిరితిత్తులు కూడా ప్రతి సారి పొగ పీల్చినప్పుడు నేరుగా ప్రభావితమవుతాయి. అప్పుడప్పుడు ధూమపానం చేసినా శ్వాసనాళాల్లో వాపు, చికాకు ఏర్పడుతాయి. దీర్ఘకాలిక దగ్గు, శ్వాసలో గురక, శారీరక శ్రమ సమయంలో ఆయాసం, తరచూ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు కనిపిస్తాయి. అంతేకాకుండా కాలుష్య కారకాలు, సూక్ష్మజీవులను తొలగించే ఊపిరితిత్తుల సహజ రక్షణ వ్యవస్థ కూడా బలహీనపడుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) అంచనాల ప్రకారం, పొగాకు వినియోగం ప్రపంచవ్యాప్తంగా నివారించగలిగే మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉంది. ప్రతి ఏడాది 80 లక్షలకు పైగా మరణాలు పొగాకు కారణంగానే సంభవిస్తున్నాయి. వీటిలో గణనీయమైన భాగం శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్లకు సంబంధించినవే. ధూమపానం వల్ల కలిగే అత్యంత తీవ్రమైన ప్రమాదాల్లో క్యాన్సర్ ఒకటి. పొగాకు పొగలో ఉండే క్యాన్సర్ కారకాలు తక్కువ మోతాదులోనైనా డీఎన్ఏను దెబ్బతీస్తాయి. కాలక్రమేణా ఈ నష్టం పేరుకుపోయి అసాధారణ కణాల పెరుగుదలకు దారితీసే అవకాశం ఉంటుంది.

### అప్పుడప్పుడు స్మోక్ చేసినా క్యాన్సర్ వచ్చే ప్రమాదం..

ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రపంచంలో అత్యంత సాధారణ, ప్రాణాంతక క్యాన్సర్లలో ఒకటిగా కొనసాగుతోంది. పరిశోధనల ప్రకారం అప్పుడప్పుడు మాత్రమే ధూమపానం చేసే వారిలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం, ఎప్పుడూ ధూమపానం చేయని వారితో పోలిస్తే ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా ఆహారనాళం, నోటి గుహ, గొంతు, మూత్రాశయం వంటి ఇతర అవయవాల క్యాన్సర్లతో కూడా పొగాకు వినియోగానికి సంబంధం ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. చాలామంది తమను తాము సోషల్ స్మోకర్స్ గా భావిస్తూ తాము వ్యసనానికి గురికాలేదని అనుకుంటారు. కానీ నికోటిన్ ప్రపంచంలో అత్యంత వ్యసనపరచే పదార్థాల్లో ఒకటి. పదేపదే నికోటిన్‌కు గురికావడం వల్ల మెదడులో బహుమతి, ఆధారపడే వ్యవస్థలకు సంబంధించిన మార్గాల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. మొదట స్నేహితులతో లేదా ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే ప్రారంభమైన ధూమపానం, క్రమంగా రోజువారీ అలవాటుగా మారే ప్రమాదం ఉంటుంది. నిపుణులు చెబుతున్న ముఖ్యమైన విషయం ఏమిటంటే, ధూమపానానికి సురక్షితమైన స్థాయి అంటూ ఏదీ లేదు. రోజుకు ఒకటి నుంచి నాలుగు సిగరెట్లు మాత్రమే తాగినా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. అప్పుడప్పుడు ధూమపానం చేసే వారిలో కూడా ఊపిరితిత్తుల నష్టం, క్యాన్సర్ ప్రమాదం పూర్తిగా తొలగిపోదు. పొగాకు పొగ రక్తనాళాలను తక్కువ సమయంలోనే దెబ్బతీస్తుంది. అలాగే నికోటిన్‌పై ఆధారపడే పరిస్థితి కూడా అప్పుడప్పుడు వినియోగించినా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అందువల్ల అప్పుడప్పుడు ధూమపానం చేయడం హానికరం కాదనే భావన తప్పుదారి పట్టించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధూమపానం పరిమాణాన్ని తగ్గించడం కొంత ప్రయోజనం కలిగించినప్పటికీ, పొగాకు సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి పూర్తిగా మానేయడమే అత్యంత ప్రభావవంతమైన మార్గమని వారు సూచిస్తున్నారు.



# చంచల్‌గూడ జైలుకు ప్రభాస్.. 'స్పిరిట్' కీలక షెడ్యూల్ షురూ!

రెబల్ స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'స్పిరిట్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన కీలకమైన షెడ్యూల్ ఆదివారం నుంచి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో మొదలుకానుంది. ఈ షెడ్యూల్‌లో హీరో ప్రభాస్ స్వయంగా పాల్గొనబోతున్నట్లు సమాచారం. కథలో ఎంతో కీలకమైన సన్నివేశాలను ఈ జైలు లొకేషన్‌లో చిత్రీకరించేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేసింది. హై వోల్టేజ్ డ్రామా, యాక్షన్ సీక్వెన్స్‌లుగా సాగే ఈ సీన్స్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని ఇండస్ట్రీ టాక్. సందీప్ రెడ్డి వంగా మార్క్ మేకింగ్ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. ఈ షెడ్యూల్ పూర్తవగానే ప్రస్తుత షూటింగ్ ఫేజ్ ముగుస్తుంది. వెంటనే ఎలాంటి బ్రేక్ లేకుండా తర్వాతి షెడ్యూల్‌ను మొదలుపెట్టేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న 'స్పిరిట్'పై ప్రభాస్ ఫ్యాన్స్‌లో ఇప్పటికే భారీ హైప్ నెలకొంది.



# 'సింగ్ గీతం'కు ఫ్యామిలీ ఆఫర్.. తెలంగాణ మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధర తగ్గింపు!

లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు 61వ చిత్రంగా తెరకెక్కిన 'సింగ్ గీతం' సినిమా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో అయాన్, అహల్య ప్రధాన పాత్రల్లో నటించారు. అయితే సినిమాకు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ నేపథ్యంలో మేకర్స్ తెలంగాణలోని మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు రూ.200గా ఉన్న టికెట్ ధరను రూ.175కు తగ్గించారు. ఫ్యామిలీ ఆడియన్స్‌కు సినిమా మరింత అందుబాటులో ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకు పలువురు సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా, తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ కూడా సపోర్ట్ చేస్తూ ప్రమోట్ చేశారు. ఈ పాజిటివ్ ఎండార్స్‌మెంట్స్, టికెట్ ధర తగ్గింపు వీక్ డేస్‌లో సినిమా వసూళ్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాలి. ఈ చిత్రంలో శాలిని కొండెపూడి, నివేదా పేతురాజ్, శివన్నారాయణ, బెనర్జీ, తులసి శివమణి, అగు స్టాన్లీ చియెడోజీ కీలక పాత్రల్లో కనిపించారు. విజయ్ దేవరకొండ స్పెషల్ క్యామియోలో మెరిశారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.



# లాభాల్లోకి సామ్ సినిమా.. 'బంగారం' వసూళ్లు ఎంతంటే?

చాన్నాళ్ల తర్వాత 'మా ఇంటి బంగారం' సినిమాతో వచ్చిన సమంత.. బాక్సాఫీస్ దగ్గర రచ్చ చేస్తోంది. టాక్ ఓ మాదిరిగా వచ్చినప్పటికీ, స్కూల్స్ కూడా తెరిచేసినప్పటికీ ఫ్యామిలీ ఈ మూవీ చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అదంతా కలెక్షన్స్ రూపంలో కనిపిస్తోంది. రెండు రోజుల్లో ఊహించని వసూళ్లు రావడం ట్రేడ్ వర్గాలని ఆశ్చర్యపరుస్తోంది. ఇంతకీ ఎన్ని కోట్లు వచ్చాయి? సమంత ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'మా ఇంటి బంగారం'. ఇందులో హీరో ఎవరూ లేరు. నందిని రెడ్డి దర్శకత్వం వహించగా.. సామ్ భర్త రాజ్ నిడిమోరు, స్టోరీ అందించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరించారు. విడుదలకు ముందు ఓ మాదిరి హైప్ ఉన్నప్పటికీ థియేటర్లలోకి సినిమా వచ్చిన తర్వాత మంచి వసూళు రాబడుతోంది. తొలిరోజు రూ.13.15 కోట్ల గ్రాస్ రాగా.. రెండు రోజులకు కలిపి రూ.28 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు పోస్టర్ రిలీజ్ చేశారు. అంటే రెండో రోజు ఏకంగా దాదాపు రూ.15 కోట్లు వచ్చినట్లే. ఈ నంబర్స్ బట్టి సమంత సినిమా.. తొలి రెండు రోజుల్లోనే లాభాల్లోకి వచ్చేసింది. ఈ సినిమా సక్సెస్ అవడంతో పాటు సమంత జీవితంలోనూ మరో ముందడుగు వేసింది. ప్రస్తుతం ఈమె ప్రెగ్నెన్సీతో ఉంది. శనివారం జరిగిన సక్సెస్ సెలబ్రేషన్‌లో బేబీ బంప్‌తో కనిపించింది. ఈ ఏడాది డిసెంబరులోనే బిడ్డకు జన్మనివ్వబోతుందని కూడా మాట్లాడుకుంటున్నారు. గతేడాది డిసెంబరులో దర్శకుడు రాజ్ నిడిమోరుని సమంత పెళ్లి చేసుకుంది.

# 'చెన్నై లవ్ స్టోరీ'తో మరో బ్లాక్‌బస్టర్ ఖాయం..



యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా తిరుపతిలో నిర్వహించిన 'జిగితార' సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరం చేసిన వ్యాఖ్యలు మరింత హాట్ టాపిక్‌గా మారాయి. ఈ సందర్భంగా మాట్లాడిన కిరణ్ అబ్బవరం, 'క' సినిమా మంచి విజయాన్ని సాధించిందని, 'కె ర్యాంప్'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నామని, ఇప్పుడు 'చెన్నై లవ్ స్టోరీ' కూడా అదే స్థాయిలో విజయాన్ని అందుకుంటుందని పూర్తి నమ్మకంతో చెప్పారు. 'చెన్నై లవ్ స్టోరీ'లో తన పాత్ర ఇప్పటివరకు చేసిన సినిమాల కంటే పూర్తిగా భిన్నంగా ఉంటుందని కిరణ్ తెలిపారు. ఈ సినిమా కథ విన్నప్పుడు తన జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు గుర్తొచ్చాయని, ఆ కారణంగా ఈ కథతో చాలా ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యానని చెప్పారు. ఈ సినిమా నా జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేసింది. చాలా ఎమోషనల్‌గా ఫీలయ్యాను. ప్రేక్షకులు కూడా ఈ కథకు కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాను అని కిరణ్ పేర్కొన్నారు.

# బిగ్‌బాస్ 10లోకి జబర్దస్త్ బ్యూటీ

## సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం!



తెలుగు బుల్లితెర ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'బిగ్‌బాస్ తెలుగు' పదో సీజన్‌కు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే విజయవంతంగా తొమ్మిది సీజన్లు పూర్తి చేసుకున్న ఈ రియాలిటీ షో, ఇప్పుడు ల్యాండ్‌మార్క్ సీజన్‌గా పదో సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. మేకర్స్ వరుస ప్రోమోలు, అప్‌డేట్స్‌తో ఆసక్తిని పెంచుతుండగా, కంటెస్టెంట్ల ఎంపికపై కూడా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం 'బిగ్‌బాస్ తెలుగు 10' ఆగస్టు చివరి వారంలో లేదా సెప్టెంబర్ తొలి వారంలో ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈసారి కూడా సెలబ్రిటీలతో పాటు సామాన్యులకు అవకాశం కల్పిస్తూ 'అగ్నిపరీక్ష 2' ద్వారా కంటెస్టెంట్లను ఎంపిక చేయనున్నారు.
పదో సీజన్ కావడంతో హౌస్‌లో అనేక సర్‌ప్రైజ్‌లు, కొత్త గేమ్స్, వినూత్న టాస్కులు, భిన్నమైన కాన్సెప్ట్‌లు ఉండనున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ సీజన్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే పలువురు టీవీ నటులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల పేర్లు బిగ్‌బాస్ కంటెస్టెంట్ల జాబితాలో వినిపిస్తున్నాయి. పల్లవి గౌడ, తేజస్విని గౌడ, నందూస్ వరల్డ్ ఫేమ్ నందన, వాసంతి కృష్ణన్ కుటుంబ సభ్యులు, ఎక్స్‌ప్రెస్ హరి, నూకరాజు, రాకింగ్ రాకేష్, జ్యోతి, రాయల్ మెక్ రమణ, శివ్, కడలి సత్యనారాయణ, జబర్దస్త్ వర్ష, వర్షిణి, ప్రభాకర్ లేదా చంద్రహాస్ వంటి పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.
అయితే ఈ జాబితాలో తాజాగా మరో పేరు బలంగా వినిపిస్తోంది. ఆమెనే జబర్దస్త్ లేడీ కమెడియన్ పవిత్ర. జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి పలు కామెడీ షోల ద్వారా మంచి గుర్తింపు సంపాదించుకున్న పవిత్ర ప్రస్తుతం బిగ్‌బాస్ సీజన్ 10లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఒకప్పుడు బ్యూటీ పార్లర్‌లో పనిచేసిన పవిత్ర, తన ప్రతిభతో, కష్టంతో బుల్లితెరపై ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కామెడీ టైమింగ్, ఎనర్జీ, సహజమైన ప్రవర్తనతో ఆమె ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గతంలో కూడా పవిత్ర పేరు బిగ్‌బాస్ కంటెస్టెంట్‌గా పలుమార్లు వినిపించింది. అయితే ఈసారి మాత్రం ఆమె హౌస్‌లోకి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సోషల్ మీడియా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే బిగ్‌బాస్ టీమ్ ఆమెతో చర్చలు జరిపినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. పవిత్ర నిజంగానే బిగ్‌బాస్ హౌస్‌లోకి అడుగుపెడితే ఎంటర్‌టైన్‌మెంట్‌కు కొదవ ఉండదని అభిమానులు భావిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967